# అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

- కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 2 అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 01-సిర్పూర్ నియోజకవర్గంలో 293 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో 117-హడ్కిలి నుంచి 117-ఏ అదనపు పోలింగ్ కేంద్రాన్ని ఇటిక్యాల పహాడ్‌లో.. అలాగే 05-ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 304 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో 171-పంగిడి మాదర నుంచి 171-ఏ అదనపు పోలింగ్ కేంద్రాన్ని బుగ్గగూడలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ విషయాన్ని ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు గమనించి, ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

### సాయంత్రం 4 గంటల్లోగా ఓటు హక్కు వినియోగించుకోవాలి..

పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోగా అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు. ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి ఓటూ విలువైనదేనని పేర్కొన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, వీల్ చైర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE



★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

CHANGE OF NAME

★ I, DAVA SOBHA RANI (Old Name), R/o. Q.No. ND-11, Pragathi Colony, B-Zone, Ramakrishnapur, Mancherial-504 301. Changed My Name as DAVA SHOBHA RANI (New Name), W/o. Palivela Prasanna Kumar.
NT-313011

★ I, BHADRA SUPRIYA (Old Name), R/o. 4-308, Zafar Nagar, Mancherial-504 208. Changed My Name as BHADRA SHREYA (New Name), D/o. Bhadra Sujan Kumar.
NT-313011

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ అజయ్ ఉల్లం

సిర్పూర్(టీ), నవంబర్ 18 : సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ కోర్టులో డిసెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్‌ఆదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ అజయ్ ఉల్లం సూచించారు. మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో శనివారం సిర్పూర్(టీ) కోర్టు పరిధిలోని పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులు, భూ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంక్, కేసులను రాజీమార్గంలో లోక్ ఆదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటల సీఐ సాదిక్ పాషా, కాగజ్‌నగర్ సీఐ నాగరాజు, సిర్పూర్(టీ) ఎస్‌ఐ దీకొండ రమేశ్, సిర్పూర్(టీ) కోర్టు పరిధిలోని పలు మండలాల ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చు పక్కాగా నమోదు చేయాలి

- నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు విశ్వజిత్ దత్తా, ఎన్నికల వ్యయ తనిఖీ అధికారి అశోక్‌కుమార్ సుతార్
- ఎమ్మెల్యే అభ్యర్థులు, ఏజెంట్లతో సమావేశం



మాట్లాడుతున్న పరిశీలకుడు విశ్వజిత్ దత్తా

బెల్లంపల్లి, నవంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు తమ ఖర్చులను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు విశ్వజిత్ దత్తా, ఎన్నికల వ్యయ తనిఖీ అధికారి అశోక్‌కుమార్ సుతార్ తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే అభ్యర్థులు, ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల వ్యయంపై తగిన సలహాలు, సూచనలు చేశారు. అభ్యర్థులు తమ ఖర్చులను తప్పకుండా రిజిస్టర్‌లో నమోదు చేసి, సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థులు, ఏజెంట్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మంచిర్యాలలో రెండో విడుత ర్యాండమైజేషన్..

గర్మిళ్ల, నవంబర్ 18 : ఎన్నికల నిర్వహణలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా అన్నారు. మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాములుతో కలిసి రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ల రెండోవిడుత ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ.. ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద 24 గంటల పాటు బందోబస్తు ఉంటుందన్నారు. ప్రతీ స్ట్రాంగ్‌రూంకు డబుల్ లాక్ సిస్టం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు సంధ్యారాణి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్
- దేవాపూర్‌లో ఆకస్మిక తనిఖీ



దేవాపూర్‌లో ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

కాసిపేట, నవంబర్ 18 : ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని బూత్‌స్థాయి అధికారులను మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. కాసిపేట మండలం దేవాపూర్‌లోని పలు వార్డుల్లో జరుగుతున్న ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రామన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ.. తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ పరిధిలో పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని, త్వరగా ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో ఎంఏ అలీం, సర్వేయర్ చారి, కార్యదర్శి కవిత, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పత్తి తీసుకురావాలి

మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్



పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

లక్షెట్టిపేట, నవంబర్ 18 : రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి, ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ సూచించారు. లక్షెట్టిపేట పట్టణంలోని వెంకటేశ్వర కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోళ్లను శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.7,020 మద్దతు ధర అందిస్తున్నదని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తమ బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కు అనుసంధానం చేసుకున్న ఫోన్ నెంబర్ కేంద్రంలో సమర్పించాలని తెలిపారు. పత్తి డబ్బు నేరుగా రైతు ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో ఉదయ్‌షహా, డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ గజానంద్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ చుంచు చిన్నయ్య, కాటన్ మిల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన



వాంకిడి : పోలింగ్ కేంద్రం వద్ద గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ వెంకటరమణ

వాంకిడి, నవంబర్ 18 : వాంకిడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మారుమూల, సమస్యాత్మక ఖమానా, వెల్గి గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ సాగర్‌తో కలసి ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్నందున ఓటు వేసేందుకు ఎవరూ భయపడవద్దని, పోలీసులు తోడుగా ఉంటారని తెలిపారు. యువత, గ్రామస్తులు మావోయిస్టు ప్రలోభాలకు లోనుకావద్దని, వారికి సహకరించవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, పోలీసులు ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, సహకరిస్తారని తెలిపారు.